

MORE PEOPLE THE WORLD OVER
RIDE ON GOODYEAR TYRES THAN
ON ANY OTHER MAKE

No.121

500 పౌన్లు బహుమతి

24 గంటలలో యౌవనము సమకూరింపుము

యౌవనమును, జీవశక్తిని సంపాదించుటలో జగత్ప్రసిద్ధమైన విటమిన్ టానిక్‌గా ఎటోజెన్ పనిచేయదని బుజువుపరచు ఎవరికైనను 500 పౌన్లు బహుమతిగా ఇవ్వ బడును. నీవు అశక్తుడవగుట, వృద్ధుడవగుట, దుర్బలుడవైనను, విటోజెన్ ఆ పురుషత్వాన్ని పెంచి, నీ జీవితాన్ని నీపై ప్రదర్శించుట కొరకు సారి యవుతావు. 50 రోజులకు ఇవ్వబడు ఈ పరీక్షల ఖర్చు ప్రత్యేకము.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. అడ్రెస్సు స్పష్టంగా విడి అక్షరాలతో వ్రాయవలెను. లేనిచో భోగట్టాలు అర్హులకు గమనింపబడవు.

ఆందరు కొనుటకుదక్కదు కొరకు లేక ... ప్రతిజ్ఞాపత్రము
వి. పి. పి. కా (తపాలా ఖర్చులు ఉచితము) పంపించబడును.

VITOGEN AGENCY,
P. O. Box 1141, Bombay 1.

మార్గో

పేపనూనెతో తయారుచేయబడునది మార్గో సబ్బు యొక్కటే. చర్మమునకు పేపనూనె శ్రేష్ఠమైన దని చర్మ నిపుణుల యుద్దేశ్యము.

ప్రతిరోజు మార్గో సబ్బు వాడి మీ అందమును నిలబెట్టుకొనుడు.

ఇది యొక్కటే నిజమైన పేపనూనె సబ్బు

CALCUTTA CHEMICAL

J.H.C. 3

Dalmia BISCUITS

ARE ALWAYS CRISP
AND OVEN FRESH

Try a Packet Today



AVAILABLE IN
Many VARIETIES.
Nice, Salt, Cream Finger.
Arrowroot, Baby Barley.
Cream Cracker and Deluxe.

OBTAINABLE AT ALL GOOD STORES AND RESTAURANTS

Trade Enquiries to:
PATIALA BISCUIT MANUFACTURERS LTD.,
RAJPURA (PATIALA STATE)

చిన్నకథ

వైకుంఠశాలువ

"రవి"

(ప్రేమచంద్ కథకనువాదం)

బాబూకొడుకు లిరువురూ గుడిసెముందు ఆరిపోతున్న సెగడిముందు ముడుచుకు కూర్చున్నారు. గుడిసెలో పలకోడలు ప్రసవవేదనపడుతోంది. ఆగి,ఆగి వినిపిస్తున్న ఆమె మూలుగుబాకులూవాళ్ల హృదయకవాటాలను దూసుకుపోతోంది. చలికాలము ఊరంతా అంధకారంలో మాటు మణిగింది. ప్రకృతియావత్తు బుయాకంగానున్నది.

"బ్రతకడు లాభంలేదురా. ఒక్కసారి లోపలకుపోయి చూచిరా" అన్నాడు తండ్రి.

"చచ్చేది కొక్కిన చావగూడదూ? తన్నుకు తన్నుకు చావడమెందుకు? చూచి చేసేదేమిటి?" అన్నాడు కొడుకు.

"బ్రతికినన్నాళ్లూ అది పనోపాబో చేసి తెచ్చి పెడితే సుఖంగా తిని యిప్పు డంటరా ఆమాట అనాలిసింది దొంగనాయాలా!" అన్నాడు తండ్రి.

"ఆ మెలికలు మెలికలు తిరిగిపోవడం, లేవతపాతన్నుకోవడం, ఆ బేసులుత్రిప్పడం నేను చూడలేనే!" అన్నాడు కొడుకు.

మాదిగకుటుంబం. ఊరంచరకూ పిల్లం పేనే యీసడింపు. తండ్రి ఒక్కరోజు పనిచేస్తే మూడురోజులు నియమంగా ఎగనాంపెడతాడు. ఇకకొడుకంటే అరగంటసేపు పనిసేస్తే గంటచిలుము పీకుతాడు. ఇందుచే పిల్లను కూలికి పిలవడానికి గూడా భయపడుతారు. ఇంట్లో ఆరోజుకు సరిపడే మట్టినూకఉన్నాసరే ఆ ప్రొద్దువాళ్లు పనిచేస్తేఒట్టు. ఎప్పుడైనా మరీ నాలుగైదుపస్తులకు మిగిలితే అప్పుడు కూలి అనో నాలి అనో బయలుదేరుతారు. చేతిలో నాలుగుడబ్బులాడినవాడు ఊ చిలుంపీకుతూ కూర్చుంటారు. గ్రామంలో పనికి కొదువలేదు. రైతువారిగ్రామం చేసుకొనేవారికి వోపినంతపని. కాని పిల్లిద్దూకలని ఒక్కరు చేసేపనిగూడాచేయరు. అందుచే పిల్లను కూలికి పిలవడానికి ప్రతి వొక్కరూ భయపడతారు. పిల్లిద్దరూ ఏ చైరాసులో అయివుంటే వాళ్ల సుఖదుఃఖాలతోగాని నియమనిష్టలతో గాని మనకు పనిలేదు. అదివాళ్ళప్రవృత్తి. కాని కిళ్ళదొకవిచిత్రజీవనము. ఇంట్లో రెండు మూడు మట్టిపాత్రలు వినా స్థిరాస్తిఅంటూ ఏమీలేదు. ఏదో ఒకటి మొలకుచుట్టుకొని కాలక్షేపం చేయగలరు. ప్రకృతి గమనంతో వాళ్లకు పనిలేదు. అప్పుతో రలుమునిగివున్నారు. తిట్లు తినగలరు. నినయంగాతన్నులు గూడా తినగలరు. తిరిగి వసూలు చేయగలమనే ధీలూసా లేకపోయినప్పటికి ఊరివారు పొవాలో వేడో అప్పయిస్తూనే ఉంటారు. అప్పునప్పుడు దగ్గరనున్న పొలాల్లోనుండి చెరుకుగడలూ, మొక్కజొన్న పొత్తులూ దొంగిలించుకొస్తుంటారు. ఇలాంటి మనః ప్రవృత్తితో తండ్రి డెబ్బదిసంవత్సరాలు మాత్రం వెనక వేయగలిగాడు. నేనుమాత్రం తక్కువ తిన్నానా అన్నట్లు కొడుకు తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నాడు. నేడుగూడా ఎచ్చటినుండో నాలుగు మొక్కజొన్నకండెలు తెచ్చుకొని సెగడిలో కాల్చుకొన్నారు. పెద్దవానిపెండ్లాము చాలాకాలముక్రిందటనే చనిపోయింది. కొడుకు పెండ్లి క్రిందటిసాలే అయింది. ఎప్పుడైతే కోడలు యింట్లో అడుగుపెట్టిందో పీర్ల పంట పండింది. అది పనిపాటూ చేసి యీ తిండిపోతులను మేపేది. ఆమె వచ్చినప్పటినుండి పీర్లు మరీ సోమరిపోతుల్లా తయారయారు. కొద్దిగా మిడిసిపాటు గూడా వాళ్లకు తెలియకుండానే వాళ్ల లో ప్రవేశించింది. తప్పు జారి ఎవరైనా కూలికని పిలిస్తే గిట్టకుండా కూలి అడిగేవారు. ఆమె తెచ్చిపెడితే తిని ఊ చిలుంపీకుతూ తత్వాలు పాడుతుంటారు.

ఆస్త్రీ నేడు ప్రసవవేదనతో బాధపడుతోంది చావడానికి సిద్ధంగా వున్నది. బహుశః వాళ్ల ఉద్దేశ్యము గూడా ఇదే అయివుంటుంది. చచ్చేది చటుక్కున చస్తే కథే మాస్తుంది.

"ఎట్లా ఉన్నదో ఒక్కమారు చూచిరారా! మంత్రసాని నేమున్నా పిలవాలేమో? ఆముండ ముందుగానే చెయిజారుతుందికామోసు నన్నాడు తండ్రి మొక్కజొన్న పొత్తిని పండ్లతో త్రిప్పుతూ.

కొడుక్కి భయ మేమిటంటే తనను లోపలకు పోనిచ్చిఉన్న నాలుగుపొత్తులూ తండ్రే తింటాడని అందుచే లోపలకు పోవడానికి భయమేస్తుంటే అన్నాడు తల గోకుతూ.

"భయం ఏభయంరా? నే నిక్కడుండగానే భయమా?"

"అయితేనీవుపోయిచూచిరారాదట్టే?" "నా పెళ్లానికి జబ్బుచేసినప్పుడు మూడు రోజులు దాని మంచమిడిసిపెట్టానటరా? పోయి చూచిరారా? నన్ను చూస్తే మరీ తన్నుకొంటుంది."

"అయితే యింట్లో ఉగ్గిన్నెడాముదమైనా లేదే? ఎట్లనే?"

"అన్నీ వస్తవి. పైన భగవంతుడున్నాడు. ఇప్పుడు రాగిదమ్మిడీ యియ్యనివారే ఆ పు పిలిచి గూపాయలకు రూపాయలిస్తారు. నాకు తొమ్మిదిమంది పిల్లలుపుట్టారు. ఇంట్లో ఎప్పుడూ పగిలిపోయిన చిల్లిగవ్వ ఉండేది కాదు. అయినా భగవంతు డెప్పటికప్పుడు ఎలానో వొడ్డుపట్టిస్తునే ఉండేవాడు."

ఏ సమాజం రాత్రింపవళ్లు కష్టించి పని చేసినా తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట దొరకడంలేదో ఆ సమాజానికి పట్టిన నీడపురుగులివి. రైతుబాబుల అమాయకత్వాన్ని ఆధారం చేసుకొని పిల్లిలా సోమరిపోతుల్లా తయారవుతారు. తండ్రి కొడుకులిరువురూ అంగసౌష్ఠవానికిగాని, తెలివికిగాని లోపంలేదు. కాని ప్రయోజనం? రైతుబాబులకు సాయపడి భూమిదున్ని ప్రపంచానికింత భుక్తికల్పించడానికి మారుగా నీడపురుగుల్లా తయారయారు. రెండుకోజులనుండి తిండిలేని కారణమున గింజలయిపోయినా వట్టి జొంట్లే నమలుతున్నారు. ఇంతలో మునీలోడికి యిరువది సంవత్సరాలనాడు జమీందారుగారు పెట్టిన భోజనంమాట గుర్తికివచ్చింది. అది వానిజీవితములో మరపురాని విషయం. ఆమాట జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా వాడు ఊరికే లొట్టలు వేస్తాడు. "అబ్బా! ఏమిచెప్పేదిరా? ఆమాట తలిస్తే నోరూరుతుందిరా! ఇంతవరకు మళ్లా అలాంటి తిండి తినలేదురా! అయ్యేందో పూరీలంటరా! తిన్నోళ్లకు తిన్నన్ని ఒక చిన్నోళ్లేంటి? పెద్దోళ్లేంటి? మంది ఏమి తిన్నారురా! మిఠాయీలు, లడ్డూలు, పరమాన్నం...అబ్బ తలుచుకొంటే నోరూరుతుందిరా! ఏ వస్తువు కావాలన్నా ఏమీ ఆటంకములేదు. ఏది కావాలంటే అది. ఎంతకావాలంటే అంత. ఏమితిన్నారురా మంది. ఇట్టా ఏలుపెడితే అందేట్టు తిన్నారు. వడ్డించేవారుగూడా వద్దని చేతులడ్డము పెడుతున్నా ఊరుకొంటేనా? ఊపొర దొబ్బిపోవడమే! పోవడం. భోజనాలయినాక తమలపాకులిచ్చారసె. పొట్టలో ఖాళీ ఉండి చస్తేనా తినడానికి. ఏందసె! కొంత మందసలు నుంచోలేకపోయారు. యాడ్లనే పేడకుప్పల్లా కూలబడిపోయారసె!"

"ఇప్పుడైతే ఆలాంటి భోజనమెవరూ పెట్టరనుకొంటా" నన్నాడు కొడుకులొట్టలు వేస్తూ.

"ఇప్పుడా? ఇప్పుడెవరు పెడతారురా! అంతా లేమనింగు, లేమనింగంట. ఆ రోజులుపోరు. ఇప్పుడంతా చవకపారుగా ఏమొస్తుందా అని చూస్తుంటారు. పెండ్లికిగాని పేరంటానికిగాని ఇప్పుడలా ఖర్చుపెట్టేవాళ్లేరా! దమ్మిడీ కాడినుండి గీసి గీసి బేరాలాడ్తారు. ఇపుడా?..."

"అయితే నీ వొక్క యిరవై పూరీలు తిన్నావనుకుంటా?"

"ఒక్క యిరవై ఏం కర్మరా! ఇంకా ఎక్కువే తినిఉంటాను."

"నేనైతే యాభై తినేవాడినే!"

"ఓసి నేనూ యాభైకి తక్కువతిని వుండను. నీవు నాలో సగం కూడా తిన లేవు."

ఉన్న రెండుబొండ్లూ పీకి ఇన్నినీళ్ళు త్రాగి సెగడిముందిరువురూ మూడంకెవేసి పండుకొన్నారు.

లోపల ఆమెయింకా మూలుగుతూనే ఉన్నది.

ఉదయాన్నే కొడుకు లోపలికిపోయి చూచేసరికి ఆమె ముఖము పైన ఈగలు ముసురుకున్నాయి. శరీరమంతా కొయ్యబారిపోయింది. కనులు లోపలికి పీక్కుపోయాయి. చనిపోయిన శవపు ఆమెపొట్ట మీద పడివున్నది. ఒడలంతా ధూళి ధూసరితమైయున్నది. ఈ భయానక దృశ్యాన్ని చూడలేక వియత్పథగామి మేఘాలవాటుకు తప్పుకొన్నాడు. కొడుకు పరుగెత్తుకొంటూ తండ్రిదగ్గరకు వచ్చాడు. ఇద్దరూ గుండెలు బాదుకొంటూ బిగ్గరగా ఏడువసాగారు. ఏడుపు విని చుట్టుపట్లవారంతా ప్రోగయి ప్రాచీన సంప్రదాయానుసారం అనునయవాక్యాలు పలుకసాగారు.

ఏడ్చి ప్రయోజన మేమిటో చెప్పండ్రా! ఏడ్చి మీ రేమయినా దానిని తీసుకురాగలరా? ముందు జరుగవలసిన పని చూడండి. ఇవ్వాళ యింట్లో రేపు మంట్లో. పసుపు, కుంకుమతో పెళ్లి పోయింది. పుణ్యాత్ములారా. కట్టెలు, గుడ్డకావాలికామోసు. ఇంట్లో ఉన్నవా? లేకపోతే అలా ఊరిలోకిపోయి అడుక్కొనిరండి. లేవండి. ఏడిస్తే లాభం.?

బాబూ కొడుకు లిరువురూ ఏడుస్తూ జమీందారుగారి దగ్గరికి పోయారు. ఇదిగో పనికి వస్తామనిచెప్పి ఎగనాం పెట్టేవారు. అందుచే జమీందారు గారు వీళ్ళంటేనే ఏవగించుకొంటారు. కాని ఎడుస్తూ ముఖము పస్తున్నమునిలోడిని చూచి "ఎందుకురా అలా ఏడుస్తావ్! ఈమధ్య కనిపించడమే లేదు. ఊరులో ఉంటున్నావా? లేక..."

మునిలోడు వంక వంక చంణాలు పెడుతూ "ఒక కట్టకాల మొచ్చింది దొరా! కోడలు రాత్రి చచ్చిపోయింది. రాత్రంతా తన్నుకతన్నుక చచ్చిందిదొరా! మేమిద్దరమూ దానిముంచుకాడే కూకున్నాము. మందూమాకూ ఎప్పుడేదికావాలంటే అప్పుడదియిస్తూనే ఉన్నాము. కాని మమ్మ దగాచేసిపోయింది, దొరా! కాస్త ఉడకేసిపెట్టేదిక్కుగూడా పోయింది. మీదాసుణ్ణి దాన్నిప్పుడు మట్టిచేయాలి. నాకాడ ఉన్నదంతా మందుకూ మాకుకూ ఖర్చైపోతాను. ఏలినవారిదయయుంటే దానిని మిట్టిచేసుకుంటాను. మీకంటే నాకు దిక్కెవరుదొరా!"

జమీందారుగారు యిదివరకైతే లిట్టిపైనబడికొట్టేవాడు. కాని మునీలోడిమాటలకు జాలై ఒక్క సాంత్వనవచనమైనా పలుకకుండా రెండు రూపాయలు వాడి ముఖానగిరాపెట్టిలోపలకు వెళ్లిపోయాడు.

జమీందారే రెండు రూపాయలిస్తే లిక్కినవారికెలా తప్పుతుంది. అరగంటలో జేడకాసులూ, పావలాకాసులూ బాల్లముందు అయిదురూపాయలు ప్రోగయ్యాయి. కట్టెలిచ్చేవారు కట్టెలు, పసుపుయిచ్చేవారు పసుపు, కుంకుమ యిచ్చేవారు కుంకుమ యిచ్చారు.

మధ్యాహ్నమైనతరు వాత తండ్రీ కొడుకు లిరువురూ గుడ్డ తేవడానికి బజారుకు బయలుదేరారు. ఊళ్లోవాళ్ళు పాడె తయారుచేస్తున్నారు. ఆడవాళ్లంతా ప్రాచీనాచారం గనుక శవాన్నిచూచి ఒక్క ఏడుపు ఏడ్చిపోతున్నారు.

తగలేయడానికి కట్టెలు సరిపోతవా! అన్నాడు తండ్రి. ఆ కట్టెలు సరిపోతవిగాని గుడ్డకావాలిప్పుడన్నాడుకొడుకు.

అయితే పద. ఎదో అల్కిరకం కొందాము.

కాకమరేంటి. అదిగో యిదిగో నన్నే సరికి పొద్దుకూకద్ది. రాత్రిపూటగుడ్డ ఎవరు చూడవచ్చారే?

అబ్బ! ఏమి ఆచారంరా యిది. బ్రతుకున్నప్పుడు మొలమీదకు గుడ్డలేదుగాని చచ్చినాక వైకుంఠశాలువాలా?

గుడ్డ శవంతోగూడా కాలిపోతుందిగదే?

మరేం, మిసలుతుందనుకొన్నావా? ఈ అయిదురూపాయలు ముందే యిచ్చిఉంటే ఎ మందన్నా యిప్పిస్తే బ్రతికేదేమోరా?

ఇరువురూ వారివారి అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ బజారంతా కలదిరుగుచున్నారు. ఆరుకాణంలోకి యిరుకాణంలోకి పోయి గుడ్డలన్నీ తీయించడమేగాని ఒక్కటీ కొనేవారు గారు. ప్రొద్దు వాటారింది. ఏదైవప్రేరణో మనకైతే తెలియదుగాని యిరువురూ కల్లుపాకవద్దకు చేరుకొన్నారు. కొంచెము సేపు తటపటాయించి పూర్వాచారం గనుక లోపల ప్రవేశించారు. "చుక్కప్పా! మూగ్గూడా ఒక్కముంతే పొయ్యమన్నాడు" తండ్రి.

"తనసెంటకాసిరి, లచ్చిసెంట నవరోధవ్రాలే" మన్నట్లు ముంతసెంటచీపురులూ, చీపురుసెంటుపీటలూ ఊరాసాగినవి. కల్లుపాకచూరుక్రింద కూర్చుని నిశ్చలంగా, నిర్మొహమాటంగా, శాంతంగా వచ్చినవాటిని వచ్చినట్లు పుచ్చుకొంటున్నారు. ఇరువురూ ఆనందం ఒంట బట్టింది.

గుడ్డకొంటే లాభమేమిటిరా; శవంతో గూడా తగలడిపోతుంది. కోడలు నెంట కొంతదూరముకూడా పోదన్నాడు తండ్రి.

ఆకాశములో ఉండేదేవతలారా; మీరే సాక్ష్యం అన్నట్లు కొడుకు ఆకాశంవైపు చూస్తూ ఎక్కడిఆచారం కాకుంటే మరేంటే? ఈబొమ్మలకు యిన్నిన్ని రూపాయలెందుకిత్తారసె. ఈబొమ్మలకిత్తే పరలోకంలో ఉండేవారికి చేరతవంటావా? ఈ బొమ్మలెప్పుడూ పరలోకంపోయి వచ్చినట్టుండారే? ఎట్లా చేరతయ్యాటం?"

"గొప్పగొప్పోళ్ళి దగ్గర కావలసినంత డబ్బుంటుందిరా పారదొబ్బడానికి. మనకాడేమున్నదిరా? బూడిద;" అన్నాడు తండ్రి.

"అయితేయింటికిపోతే ఆళ్ళంతా నుడ్డేదని అడిగితే ఏమిచెపుదామే" అన్నాడు కొడుకు.

తండ్రిచిరునవ్వునవ్వి"ఎదవా! బాడ్లోదోపుకొంటే యాడో జారిపోయినవి. పొద్దుటినుండి నెదికాం. దొరకలేదని చెపుదాం. ఒకవేళవాళ్లకు నమ్మకం లేకపోయినా పిచ్చినాయాళ్లు మళ్లా డబ్బునిత్తారసె.

ఈ అనపేక్షిత సౌఖ్యానికి కొడుక్కి గూడా నవ్వువచ్చింది. ఆడదంటే యిట్టుండాలే? బలేది. పాపం బ్రతికినన్నాళ్లు కూలో నాలో చేసి తెచ్చిపెట్టింది. చచ్చినాకగూడా బలేయిందుచేసింది.

అరలాంట్రెకుపైగాకల్లుత్రాగారు. తండ్రి కల్లుపాక ప్రక్కనవున్న దుకాణములో నుండిఒకపొతికపూరీలుకొనుక్కొచ్చాడు. ఖర్చయినది ఖర్చవగా ఏకాద్దిపాతి డబ్బో మిగిలింది. ఆ కలిగొన్న సింహాల్లా యిరువురూ పూరీలమీద కెగబడ్డారు.

(7 వ పేజి చూడుము)

పిల్లల విషయంలో కూడా!
"అంతఃపరిశుభ్రతయే ఆరోగ్యానికి ప్రధానం!"



"అంతఃపరిశుభ్రతయే ఆరోగ్యానికి ప్రధానం" అనే సూత్రాన్ని చిన్నతనంతోనే నేర్చుకోవచ్చు. ఈ ఆరోగ్య సూత్రాన్ని పిల్లలు సులభంగా నేర్చుకుంటారు. అంతఃపరిశుభ్రతకై అవసరంవచ్చినప్పుడు నియమంగా ఆండ్రూస్ సేవిస్తే చాలు — సురగలో. ప్రకాశవంతంగావుండే ఈ ఆరోగ్యకరమైన పానీయం పిల్లలకు ప్రీతికరమైనది. మనం ప్రతిమాల నవసరంలేకుండానే పిల్లలు ఆండ్రూస్‌ను సేవిస్తారు. సేవించిన ప్రతి గ్లాసూ సురక్షితంగా, సమగ్రంగా, మృదువుగా అంతఃపరిశుభ్రత చేకూర్చుతుంది. నిజంగా ఆండ్రూస్ పిల్లలకు, పెద్దలకు అందరికీ ఆదర్శ ప్రాయమైన విరేచనసాధనం. ఇది అలవాటైపోయి బారించేదికాదు. ఎందుకంటే, ఎల్లప్పుడూ కొద్దిమోతాదే దాదు. ఆండ్రూస్ ఆరోగ్యవిధ్యక్తికి ఈవిధంగా తోడ్పడుతుంది.

మొదట .... ఆండ్రూస్ నోటిని నాలుకను శుభ్రపరిచి, ఉల్లాసం కలిగిస్తుంది.

తరవాత .... అది జీర్ణకోశంలో ప్రవేశించి, అమ్లాన్ని పోగొట్టుతుంది.

తదనంతరం .... ఆండ్రూస్ యకృత్తును సక్రమస్థితిలో వుంచి, పైత్యాన్ని నివారిస్తుంది.

తుదకుదక .... అంతఃపరిశుభ్రత పూర్తి అవడానికి ఆండ్రూస్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. అది హానికరమైన విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తంలోని వేడిని తగ్గించి, దానిని శుభ్రపరుస్తుంది.

కార్డాసులలో టిన్నులయందు ప్యాకింగు చేయబడినది. తాజా నరుకు ప్రతిలోట దొరకును.

ANDREWS
ఆండ్రూస్ లివర్ సాల్ట్
చలవచేసి-ఉల్లాసం-చురుకుతనం కలిగిస్తుంది

Tel: address "ORANAMENTAL"
ORIGINAL STAR RANGOON DIAMONDS

TRADE MARK

ఒరిజినల్ స్టార్ రంగూన్ వజ్రములు
GOLDEN STAR DIAMOND COMPANY,
గోల్డన్ స్టార్ డైమండ్ కంపెనీ
పెద్దబజార్ తిరుచ్చినాపల్లి.

AVAILABLE :
ORIGINAL RANGOON DIAMONDS
ఒరిజినల్ రంగూన్ డైమండ్లు దొరకును.

పరిమళముతోకూడు
కొన్న సుందరమైన తల
వెంట్రుకలకు, మృదు
వైనటువంటి చల్లని చర్మ
మునకు
అట్‌కిన్‌సన్స్
హెయిర్ ఆయిల్
మీకిష్టమైన సువాసనతో
దొరకును

ATKINSONS HAIR OIL

AP. HO. 0-112 TL J. & E. ATKINSONS LIMITED, LONDON, ENGLAND

జి. జి. బ్రాండ్ ప్రాడక్టులు మీరు కోరినన్ని దొరకక పోవచ్చును. అయితే జి. జి. ప్రాడక్టుల నాణ్యత మాత్రం యేమాత్రం మారలేదు. తగ్గలేదు.

GG BRAND

చాకొలెట్లు,
టాఫీలు,
జామ్సు (14 కంటె యెక్కువరకాలు)
ఫ్రూట్ వింగార్
స్క్వాష్, ఫ్రూట్ సిరప్
టొమెటో కెట్‌చప్
సాస్, జూస్
మామిడికాయ పచ్చడి, పెతా,
టాయ్స్ (60 కంటె యెక్కువరకాలు)
టిన్ కంటెయినర్లు: (5 గ్యాలనులు, 1 గ్యాలను, బూటుపాలిష్ టిన్నులు)

జి. జి. ఫ్రూట్ ప్రిజర్వింగ్ ఫ్యాక్టరీ
జి. జి. చాకలెట్ ఫ్యాక్టరీ
జి. జి. టాయ్ ఫ్యాక్టరీ
జి. జి. టిన్ ఫ్యాక్టరీ

G. G. INDUSTRIES-AGRA



ES 3-62 TL ERASMIC—LONDON

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, సెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలైనవానికి అమోఘమైన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG CO., MADURA.

ఏజెంట్లు: రాజా డ్రగ్ స్టోర్స్, సైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.
కిరిజా మెడికల్ స్టోర్స్, బెంగళూరు సిటీ.

"కెప్లర్" లో మంచి ఆహార పదార్థములేగాక విటమినులు గూడ గలవు.



"కెప్లర్" తిరిగి ఆహ్లాదం. పిల్లవాడికి విసుగుపుండా వారంది. ఎదుగుచున్నటువంటి పిల్లల శరీర నిర్మాణమునకు అవసరమయిన విటమినులు, ఆహారములు, మాల్ట్ ఎక్స్ ట్రాక్టు కలిసిన "కెప్లర్" కాడ్లివర్ ఆయిల్ లో గలవు. పెద్దవారు గూడ ఉబ్బు పడి, కోలుకొను చున్నప్పుడు ఎక్కువ బలము కొరకు దీనిని వాడుచున్నారు.

'KEPLER' త్రేదమార్కు

రెండు సైజుల పీపాలు.

మాల్ట్ ఎక్స్ ట్రాక్టు కలిసిన కాడ్లివర్ ఆయిల్.

బర్రోస్ వెల్కమ్ అండు కంపెని, (బి వెల్కమ్ ఫౌండేషన్ లిమిటెడ్). లండన్. బొంబాయి.

BURROUGHS WELLCOME & CO. (The Wellcome Foundation Ltd.) LONDON & BOMBAY

విజ్ఞానాభ్యుదయం

అపరూపపు కాగితం

ప్రతినిత్యం ఉపయోగించే వస్తువులైన కాగితం, గాజు, ఈ రెండు పదార్థాలు, కొత్తకొత్త అన్వేషణల ఫలితంగా అత్యధికంగా నిత్యప్రయోజనకరాలైన రూపంలో తయారుచేయబడుతున్నాయి. కాగితానికి ఇప్పుడు సమకూర్చిన కొత్త విశేషగుణంవల్ల, రబ్బరు, ఆయిల్ క్లాత్, వీటికన్నాకూడా ఎక్కువ ఉపయోగకరంగా కాగితం తయారవుతూంది. ప్లాస్టిక్స్‌తో నిబిడంచేసి కాగితంతయారు చేయటంవల్ల, నీరు, నిప్పు, చెమ్మదనం వీటివల్ల పాడుగాని కాగితపు వస్తువులు తయారుచేయటానికి అనువయింది.

ఈ కొత్తరకం కాగితంతో చేసిన ఒక దేశపట చిత్రాన్ని ఈక్రింది పరీక్షలు చేశారు. నీళ్లల్లోముంచి, ఇరవైమార్లు పిండారు. 2. బాగా ముడతలు పెట్టేనీతుపాకి ముడతలతో లొక్కారు, 3. నూనె. రంగు పులిమారు, 4. కిరసనాయిల్లో పూర్తిగా తడిపారు, 5. బురదలో కూరారు, 6. సబ్బునీళ్లల్లో ఉడకబెట్టి, బూడ్సుల బ్రషుతో కాగితంమీద రుద్దారు, 7. కాళ్లు తుడుచుకొనేచోట పెట్టి సైనికదళం అంతా దానిమీదనుంచి నడిచారు, 8. యాద్దటాంకులు దానిమీదనుంచి పోనిచ్చారు.

ఇన్నిచేసినా కాగితమూ. కాగితం మీద పటమూ ఏమాత్రమూ పాడవలేదు. సైన్యాలకోసం ఇల్లాంటి కాగితంతయారు చేశారు. ఈకాగితం మామూలు కాగితం లాగానే ఉంటుందిగాని, కాగితంలో పోగులు, ఏమాత్రం కనబడని ఒకప్లాస్టిక్ వస్తువుతో జిగిగా పెనవేసుకొనిఉంటాయి.

ఈ మాదిరి కాగితంతో నిత్యోపయోగంలో కావలసిన అనేక వస్తువులు తయారుచేసేందుకు వీలుంది. కాగితం తువ్వాళ్లు మొగం తుడుచుకొనేందుకు తయారుచేయవచ్చు. ఈ తువ్వాళ్లతో తుడుచుకొంటే, బొంతలేగి మొగాన్న అంటుకోడం ఉండదు. తడికూరలు, మాంసము, ఐస్‌క్రీమ్, ఇతర తడిపదార్థాలు ఈ కాగితం సంచిలో నిలవగా తీసికెళ్లవచ్చును. వేడి టీ, ఉడుకుతోన్న నీళ్లు ఇత్యాదుల ఈ కాగితం సంచీలలో తీసుకెళ్లవచ్చు. గోడలకు అందానికి గిలాబాచేసే ఈ కాగితం తెరలను తీసి ఉతికించి మళ్లీ గోడలకు అంటించవచ్చును. వస్తువుల తుడుచుకొనే గుడ్డ పేలికల్లాగా వాడటమేకాకుండా, దుప్పట్లు, రెయిన్‌కోట్లు, మొదలైనవి కుట్టించవచ్చును.

ఈ కాగితం తయారులో మెలామైన్ ఫార్మాల్డిహైడ్ (Melamine formaldehyte) అనే పదార్థం కాగితం తయారీ గుజ్జుతో సరాసరి కలిపితే ప్లాస్టిక్ గుణం కాగితానికి వస్తుంది. ఇప్పుడీప్పుడు యూరియా ఫార్మాల్డిహైడ్‌తోకూడా చేయగలుగుతున్నారు. ఇప్పుడు రెండు పద్ధతులలోనూ చాలా ప్రయోజనకరమైన కొత్తలు కనిబెట్టి ఉపయోగంలోకి తెచ్చి వాడుతున్నారు.

కేవలం తడికి ఆగగలిగినంత మాత్రానే కాగితం తడిఅంటకుండా చేయటం కుదరదు. చాలా భారలుగా కాగితం తయారుచేసి పొరలుపొరలుగా మధ్య నీరు అంటని గిలాబా తయారుచేస్తే తప్ప, తయారవదు. పైపొర, చిరగకుండా, పగలకుండా గట్టిగా ఉంటేనే తప్ప లోపలి పూత పాడయిపోతుంది.

ఇల్లాంటి కాగితం తయారు చేయటంలో ఖర్చుకూడా యెక్కువుండదు. ఈ పద్ధతి ఇంకా బాగా వ్యాపారంలోకి రాలేదు. నిప్పులో మండని కాగితంకూడా తయారవుతుంది. పట్టులాగా, మెత్తగా వస్త్రధారణానికి సుఖమైన కాగితం తయారుచేయటానికి రసాయన వేత్తలు కృషిచేస్తున్నారు.

కొత్తరకం గాజువస్త్రాలు

గాజును కొలిమిలో వేడిచేసి సాలీడు దారాల లాగా పోగులు తీయటంవల్ల గృహపరిశ్రమలలో నాలుగువేల కొత్తరకం పరిశ్రమలకు వీలు కల్పించబడింది.

ఈ గాజుదారాలను ప్లాస్టిక్‌తో జత చేసి, పేప బెత్తాలవంటి చేపలగాలాల కట్టలు మొదలైనవి తయారు చేశారు. గాజు, ప్లాస్టిక్స్‌తో కలిపి చేసిన మోటారు చక్రం, పెద్ద సమ్మెటతో వస్తారులు కొట్టినా, మొక్కవోనంత గట్టిది, తయారు చేయ గలిగారు. గాజుదారాలతో, తయారు చేసిన దుస్తులు, ఇస్త్రీపెట్టెతో తొమినప్పుడు మాడి పోకుండా తయారు చేశారు. నిప్పంటుకోని తెరలూ అవి తయారు చేయటానికి ఈ గాజుదారంతో చేసిన గుడ్డ బాగా ఉపకరిస్తుంది. విద్యుచ్ఛక్తి, ఉష్ణం వీటి బారినుంచి కాపాడగల గాజు గుడ్డను అనేకవిధాలుగా శాస్త్రపరికరాలలో ఉపయోగించే వీలుంది.

అగ్నిరక్షణ నిధానాలలో, నిప్పులో కాలని, గాజు వస్త్రము, కాగితంవస్త్రం ఎంతో ప్రయోజనకరంగా తయారవుతూన్నాయి. అగ్నిభయం లేకుండా ఇప్పు కట్టుకోటంలో ముందు ముందు ఈ కాగితమూ, గాజుకూడా ఎక్కువగా ఉపయోగపడవచ్చును.

వైకుంఠశాలువ

(2-వ పేజీ తరువాయి)

బకరు తినితారని, కొడతారనే భయంగాని నాకి తోకోజాలా లేదు. ఆ భావాన్ని వాళ్లెప్పుడో జయించారు.

మా ఆత్మ తృప్తిపొందింది. ఆమెకు వైకుంఠం దొరకవచ్చు నన్నాడు తండ్రి ఖాత్వికదృష్టితో.

కొడుకు తలవంచుకొని ఆమెకు తప్పక వైకుంఠం దొరుకుతుంది. ఆకాశములో ఉండే భగవంతుడూ ఆమెను వైకుంఠానికి తీసుకుపోమేము మా మనస్ఫూర్తిగా ఆమె నాశీర్వదిస్తున్నాము. ఇవ్వాళ తిన్నటువంటి తిండి మా జీవితాలలో ఎన్నడూ తినలేదు. ఒక్క తుణుగా ఏంబాబా! మనంగూడా ఎప్పుడో ఒకప్పుడు పరలోకం పోవాలి నించేగదే అన్నాడు.

తండ్రి యీ ప్రశ్నకు ప్రత్యుత్తరమీయలేదు. ఏలవంటే ఈ సమయములో పరలోక విషయాలు జ్ఞప్తికి తెచ్చుకొని బాధపడాలని వాడికిలేదు.

"ఆడకపోయినప్పుడు నాకు గుడ్డెందుకు కప్పలేదని కోడలడిగితే ఏమి చెపుతావే?"

"నీ నెత్తి అని చెపుతా."

"తప్పక అడుగుతుందనుకోవే!"

"మేమేంగాడిదలనుకొన్నావా! గుడ్డ కొరకు ఎంతెదెదికాకా నీకేం తెలుసు. నాలుగురోజులు కష్టపడితే గుడ్డగాదు దాని అమ్మనవస్తుంది. అని చెపుతాను.

నన్నడిగితే రూపాయలు నీవు మింగేశావని తప్పక చెపుతానే!

చీకటిపడింది. వినీలాకాశంలో మినుకు మినుకు మంటూ చుక్కలు కానవస్తున్నవి. కల్లుపాక శోభ హెచ్చింది. సంగీత, ఆర్థిక, రాచకీయ, మత, పారిశ్రామిక, వ్యావహారిక విషయాలెన్నో దొర్లిపోతున్నాయి. అనటి వాతావరణంలో ఆనందము, గాలిలో నిషా ఉన్నవి. కొందరు చిలుం పీకుతూ తత్వాలు పాడుకున్నారు. ఎంతోమంది యిక్కడకువచ్చి పుణ్యకాలు కల్లుతో తన్మయులై బ్రహ్మానందాన్ని పొందుతున్నారు. ఈనిషాలోపడినవాళ్లు సుఖదుఃఖాలతోగాని తుదకు తాము చచ్చామా బ్రతికామా అనే విషయాన్నే మరచిపోతున్నారు.

తండ్రి కొడుకు తిరుపురూ ఆనంద పారవశ్యంలో మునిగి ఒక్కొక్క గ్రుక్కే త్రాగుతూ ఉంటే చూచేవాళ్లంతా ఎంత అదృష్టవంతులురా! ఏనాడో పెట్టి పుట్టారనుకొనేవారు.

తినగా మిగిలిన పూరీలు, కల్లుసుంతా యిరువురిమధ్యన ఉన్నవి. కడుపునిండా తిని మిగతావి వాళ్లు వచ్చినప్పటినుండి ఆలికర్లతో వాళ్లవంకే చూస్తున్న బిచ్చగాళికిచ్చారు. దానం చేయడంలోని గౌరవం, ఆనందం, ఉల్లాసం వాళ్ల జీవితాలలో ప్రథమ పర్యాయంగా అనుభవించారు.

తీసుకో, బాగాతిని ఆశీర్వదించు. ఇది ఎవరి సంపాదనో ఆమె చనిపోయింది. కష్టపడి సంపాదించిన డబ్బిది. నీ ఆశీర్వాదమాకెంతో తప్పక చేరుతుంది. బాగాతిని ఆశీర్వదించు. నీ అంతరాత్మనుండి, ప్రత్యేంగాన్నుండి, రోమరోమాన్నుండి ఆశీర్వదించు.

కొడుకు ఆకాశంవైపు చూస్తూ ఆమె వైకుంఠానికి పోతుంది బాబా! స్వర్గానికి రాణి అవుతుంది.

తండ్రి ప్రక్కకు ఒత్తిగిలి ఆనందబాష్పాలలో ఆమె స్వర్గానికి పోకపోతే మరెవరు పోతారురా? ఆమె తప్పక వైకుంఠానికి పోతుంది. ఎవరూ ఆటంక పెట్టలేరు. చచ్చి గూడా మన జీవితాలలో ఆఖరు కోర్కె తీర్చి మరీ చచ్చింది. ఆమెస్వర్గానికి పోకపోతే దొంగనూర్కెట్టు చేసి నాళ్ళు, అష్టమానమూ బ్రుంగులు బ్రద్దలు గొట్టి దేవాలయాలలోనికి పోయి వంకవంక దణ్ణాలు పెట్టేవారు పోతారటరా? పిచ్చోడా!

నిపాకు స్థిరత్వంలేదు.

పాపం బ్రతికినన్నాళ్ళు కెపుట తీసి భూమిమీద వేసి కష్టాలతోనే కన్నుమూసిందే అంటూ తలబాదుకొంటూ ఏడుచు సాగాడు కొడుకు.

ఎంగుకురా ఏడుస్తావ్! ఈ మాయ ప్రపంచాన్ని విడిచి పోయిందా మే. పుణ్యాత్మురాలు. ఎవరు ఎంత తొందరగా ఈ మాయనుండి విడివడతారో వారే ధన్యాత్ములు.

"ఇల్లు ఇల్లని దేవు ఇల్లువాదని దేవు. నీ ఇల్లు ఎక్కడే చిలకా." అంటూ పాడ సాగాడు గంతసాగాడు. ఆనంద పారవశ్యంలో తన్మయులై మైమరచి అలా పడిపోయారు రిరువురూ.

నారకురువుమందు
10 రోజులకు పేడెడు అ॥ 8
గోసాయి గజి తైలం
చిన్న సీసా అ॥ 6. పెద్దసీసా అ॥ 10.
ప్రతి గ్రామమందు ఏజెంట్లు కావలయును.
శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదవిలయం.
ఆలూరు. (అన్నారి)

డాక్టరు నారుకు
బహిరంగ ఉత్తరము

శ్రీ వి. వి. పిళ్లై, గోడౌన్ వీధి, మద్రాసు వ్రాయునది — మీ సంవత్సరములుగ నేను తీవ్ర క్షయకర నరముల దౌర్బల్యములవల్ల కష్టపడుచుంటిని. అనేక వైద్యులకర్థ మంగ తీసుకొన్నాను గాని ఉపయోగము లేక పోయెను. అనుభవమగల నా స్నేహితుడు

ఒకడు డా॥ నారు వద్దకు పంపెను అతనివద్ద మందు వాడితిని. ఇపుడు పూర్తిగ తృప్తి గలిగించెను డా॥ నారుకు నా కృతజ్ఞతను మాటలలో తెలుపుట అసాధ్యము. వ్యాధిగల నా స్నేహితులందరు నా ప్రాణములను కాపాడిన డా॥ నారు వద్దకు వెళ్లుట యుక్తమని తెలియచేయుచున్నాను.

వీర్యము, తేజశ్శక్తి, నరముల దౌర్బల్యము, స్వప్నము, శ్వేతము, నిశ్శక్తిక, యింకను అనేక స్త్రీపురుష వ్యాధులను నయము చేయుదుము.

డా॥ నారు,
సెక్సాలజిస్టు, జాతు స్పెషలిస్టు
24, బ్రాడ్వే, మదరాసు.

ఉదయం 8 మొదలు 12 గంటలవరకు, సా. 4 మొదలు 7 గంటలవరకు. ఆదివారము, శలవరోజులలో 8–12 వరకు. సాయంత్రము మూసివేయబడును.—రహస్యమైన చికిత్స—జబాబు వ్రాయుటకు స్టాంపు పంపవలెను.

బహిష్టు ఏహేతువువలన ఆగిపోయినను, వరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక రోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును. రూ 3/- సంతానసిరోధమునకు పర్యాయ. తాత్కాలికము-రూ 2/ ఎల్లకాలము రూ 4-8-0. వి. పి. అదాలు 13.

ఒఱుబీజము నిప్పుకాయవాపు, జూరకాలు, ఒఱుబీజము, వాతరోగము. వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొదుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు 3. పోనికి మందు రూ 2/- వి. పి. అదాలు 0-13-0.

మకరధ్వజ తుంము	1 కి	రూ 8-0-0
చ్యవనప్రాశ టిన్ను	1 కి	.. 2-8-0
ద్రాక్షారిష్ట సీసా	1 కి	.. 2-8-0
అశోకారిష్ట ,,	1 కి	.. 2-8-0
కారిదిద్యరిష్ట సీసా	1 కి	.. 2-8-0
దశకాలంస్కార్ (పక్షకు)		రూ 1/-

Kaviraj R. N. CHAKRAVORTY (F. I.)
Bhowanipore : : Calcutta 25
Stockist: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, Madras.

కీర్తి మ్యాజిక్ క్యూర్

అమోఘమైన ఫలితాన్ని చూపగల ఔషధం. ఇచర్‌ను, ఎగ్జిమాను, రింగువర్మను, గుంటిమలను, గాయాలను, 24 గంటలలో మాన్పగలదు. వెల రు 0–6–0.

మాన్యుఫాక్చరర్లు: కీర్తి కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్స్, కోణాజిబజార్, బళ్లారి.

Making West End Watches for You



మెయిన్ స్ప్రింగునుండి వెలువడిన శక్తిని నంపాదించి బాలెన్సు వీలు దానిని కాలపరమాణువులుగమార్చును తక్కిన యిరవై భాగములకు వలెనే. వెస్టుఎండ్ గడియారములోని బాలెన్సు వీలు గూడ మిక్కిలి అద్భుతముగా పనిచేయును. లాండ్రాయకమగు "వెస్టు ఎండ్" గడియారమును కొనుడు.

రవాణాలు తక్కువైనందున ప్రకటింపబడినవరకాలన్నియువరపరాతావు. కాని యున్నంతవరకు సరఫరాచేయుటకు శక్తివంచలేనమంద ప్రతిప్రయత్నము చేయబడును.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

కంట్రోల్ రేటుకు తక్కువ ఖరీదులో
యు. ఎస్. ఎ. తదితర రకాల ఫౌంటెన్ కలాలు

మేలురకం యు. ఎస్. ఏ. ఫౌంటెన్ కలాలు అనేక డిజైనులలో, నాన్-కరోసివ్ గోల్డు ప్లేటెడ్ పాళీలు కలవి రు 4/8; శ్రేష్ఠమైనవి రు 7/8; 14 క్యా॥ గోల్డుపాళితో రు 7/-లు; సాలిడ్ గోల్డు పాళితో రు 10/-లు; మేలురకం రు 12/-లు స్పాక్ పెన్ రు 13/-లు; మేలురకం రు 19/-లు; ఇంకా ఎవర్ షార్ప్ కలాలు గోల్డు క్యాపుతో రు 45/-లు; జీవితకాలం పనిచేసేవి రు 24/-లు. కొంతకాలం పనిచేసేవి రు 18/-లు. ఏ ఆరుకలాలకైన అంతకు యెక్కువకైనా అర్డరు పంపితే 12½% కమీషను. అదనపు పాళీలు రు 0-8-0. మేలురకము 14 క్యా॥ రు 1-4-0 లు సాలిడ్ గోల్డు పాళి రు 4-8-0 పోస్టేజి, ప్యాకింగు రు 0-10-0 వేరు.

PIONEER WATCH CO., Post Box No: 11428, Calcutta.



ఔను, చాలభారం!

అయితే, బిడ్డలకు క్రమం తప్పకుండ, ఈ టానిక్కు తీసుకుంటుంటే, వాళ్లకు మాతృత్వం అంటే ఆనందంగా వుంటుంది.

వినో-మాల్టు జవసత్వముల నొసంగును.

ఆదర్శమైన టానిక్

బెంగాల్ యిమ్యూనిటి కంపెనీ, లిమిటెడ్., కలకత్తా 13.

బెంగాల్ యిమ్యూనిటి కంపెనీ లిమిటెడ్‌వారి ప్రాడక్టులు, స్పెషల్ డిపో, స్టాకు, దీపపు తోట్ల వుండును.

మద్రాసు: మెసర్సు ఎస్. ఎస్. మహాదేవన్, 89, సెకండ్ లైన్ వీధి, మద్రాసు.

మధుర: మెసర్సు ఎస్. ఎస్. మహాదేవన్, 200, గుడ్సుషెడ్ వీధి, మధుర.

ఆంధ్ర: మెసర్సు సౌత్ యిండియా బయోలాజికల్ అండ్ కెమికల్ కంపెనీ, 16/90, హనుమాన్‌పేట, బెజవాడ.

మద్రాసులో స్టాకిస్టులు: మెసర్సు గాబా అండ్ కంపెనీ, 86, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.